# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 123 | శనివారం | 16-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938








## వివేక్ ఆత్రేయ కథకు గ్రీన్‌సిగ్నల్?

'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న అగ్ర నటుడు రవితేజ.. పనిలోపనిగా తన తర్వాత సినిమా కోసం కథల్ని వింటున్నారు. ఇందులో భాగంగా దర్శకుడు వివేక్ ఆత్రేయ చెప్పిన కథ విని, ఓకే చేశారనే వార్త ఫిల్మ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నది. నిజానికి బాలకృష్ణతో వివేక్ ఆత్రేయ సినిమా ఉంటుందని అంతా అనుకున్నారు.

కానీ మధ్యలో అనుకోకుండా కొరటాల శివ ఎంట్రీ ఇవ్వడం, ఆయన కథను బాలయ్య ఓకే చేయడంతో వివేక్ సినిమా ప్రశ్నార్థకంగా మారింది. దాంతో ఆలస్యం చేయకుండా తన దగ్గరున్న మరో కథను రవితేజకు చెప్పి, వివేక్ ఆత్రేయ ఓకే చేయించుకున్నారట. వివేక్ ఆత్రేయ తదుపరి సినిమా రవితేజతోనే.. ఇందులో మరో మాటకు తావులేదు.. అంటూ ఫిల్మ్‌వర్గాలు బలంగా చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వస్తేగానీ ఈ సినిమాను ఎవరు నిర్మించేది తెలియదు.






## వల్గారిటీ జోక్స్‌పై బిందు మాధవి షాకింగ్ కామెంట్స్

తెలుగు టెలివిజన్‌లో కామెడీ షోలంటే ముందుగా గుర్తుకొచ్చేది జబర్ధస్త్, ఎక్స్‌ట్రా జబర్ధస్త్. ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులను అలరిస్తున్న ఈ షోలు అనేక మంది కమెడియన్స్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. చాలా మంది నటులు, యాంకర్లు, కమెడియన్స్ ఈ వేదిక ద్వారానే ఇండస్ట్రీలోకి వచ్చి స్టార్‌డమ్ సంపాదించారు. అయితే ఈ షోలపై ప్రారంభం నుంచే కొన్ని విమర్శలు కూడా వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా డబుల్ మీనింగ్ డైలాగ్స్, వల్గారిటీ జోక్స్, ఫ్యామిలీతో కలిసి చూడలేని కొన్ని స్కిట్స్‌పై సోషల్ మీడియాలో తరచూ చర్చ జరుగుతూ ఉంటుంది.ఇప్పుడు ఇదే అంశంపై హీరోయిన్, బిగ్‌బాస్ ఫేమ్ బిందు మాధవి చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి.

ఆమె నేరుగా ఏ షో పేరు ప్రస్తావించకపోయినా, నెటిజన్లు మాత్రం ఆమె కామెంట్స్‌ను జబర్దస్త్ షోకు ఇండైరెక్ట్ కౌంటర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం బిందు మాధవి కొత్తగా ప్రారంభమైన మాస్ జాతర అనే కామెడీ షోలో జడ్జిగా వ్యవహరిస్తోంది. ఈ షో కూడా కామెడీ స్కిట్స్ ఆధారంగానే నడుస్తోంది. అయితే మిగతా షోలతో పోలిస్తే ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ క్లీన్ కామెడీ అందిస్తున్నామని షో టీమ్ చెబుతోంది. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో పాల్గొన్న బిందు మాధవి ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "మాస్ జాతర పూర్తిగా ఎంటర్టైన్మెంట్‌తో నిండిన షో. మొదట నన్ను జడ్జిగా చేయమని అడిగినప్పుడు నేను వెంటనే ఒప్పుకోలేదు. ఎందుకంటే కామెడీ స్కిట్స్ అంటే ఇప్పుడు ఎక్కువగా వల్గర్ లైన్స్, డబుల్ మీనింగ్ జోక్స్ వాడుతున్నారని అనిపించింది. అలాంటి షోల్ని చూస్తూనే ఉన్నాం. అందుకే మొదట వద్దనుకున్నాను" అని చెప్పింది.

అయితే తర్వాత షో డైరెక్టర్ ప్రత్యేకంగా వచ్చి తనకు హామీ ఇచ్చారని బిందు మాధవి తెలిపింది. "మా షోలో వల్గారిటీ ఉండదు. ఎక్కడైనా అలాంటి లైన్స్ ఉంటే మీరు షో మధ్యలోనే వెళ్లిపోవచ్చు అని చెప్పారు. ఫ్యామిలీ మొత్తం కలిసి చూసేలా షో రూపొందిస్తామని భరోసా ఇచ్చారు. అందుకే నేను అంగీకరించాను" అని వివరించింది. ఇప్పటికే 28 ఎపిసోడ్లు పూర్తయ్యాయని, ఇప్పటివరకు ఒక్కసారి కూడా అసౌకర్యంగా ఫీల్ కాలేదని బిందు మాధవి చెప్పింది. "తెలుగులో ఫ్యామిలీ అంతా కలిసి కూర్చొని ఎంజాయ్ చేసేలా, వల్గారిటీ లేకుండా కామెడీ చేయగలమని మా షో నిరూపిస్తోంది. ఈ షోలో భాగమవ్వడం నాకు గర్వంగా ఉంది" అంటూ ఆమె వ్యాఖ్యానించింది. మొత్తానికి బిందు మాధవి చేసిన వ్యాఖ్యలు మరోసారి తెలుగు కామెడీ షోలలో వల్గారిటీ అంశాన్ని హాట్ టాపిక్‌గా మార్చేశాయి.



## నా స్టార్‌డమ్ అక్కడ పని చేయలేదు

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో తనకు ఎదురైన అనుభవాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు అగ్ర కథానాయకుడు సూపర్ స్టార్ రజనీకాంత్. ఇటీవల ఆశ్రమంకి సంబంధించిన 45వ వార్షికోత్సవం మరియు శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తలైవర్, ఆధ్యాత్మికత ముందు తన స్టార్‌డమ్ చాలా చిన్నదని పేర్కొన్నారు. గతంలో కేవలం రెండు రోజులు గడపడానికి ఆశ్రమానికి వచ్చిన తాను, అక్కడి ప్రకృతి ఒడిలో ప్రశాంతతను పొంది ఏకంగా 15 రోజుల పాటు ఉండిపోయానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఒకరోజు గురుదేవ్ సూచన మేరకు ఆశ్రమంలో కలియతిరుగుతున్నప్పుడు వందలాది మంది ఉన్నప్పటికీ తనను కనీసం ఒక్కరు కూడా గుర్తుపట్టకపోవడం తనను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసిందని రజనీకాంత్ వివరించారు.

సాధారణంగా తాను ఎక్కడికి వెళ్లినా ఫోటోలు, ఆటోగ్రాఫ్‌ల కోసం అభిమానులు ఎగబడతారని, కానీ ఆశ్రమంలోని వారు కనీసం తనవైపు చూడలేదని ఆయన నవ్వుతూ చెప్పారు. అక్కడ తమిళనాడుకు చెందిన వారు చాలామంది ఉన్నప్పటికీ ఎవరూ తనను పట్టించుకోలేదని, తాను అభివాదం చేస్తున్నా కనీసం స్పందించలేదని తెలిపారు. ఈ ఘటన తనలోని అహాన్ని ఒక్కసారిగా అణచివేసిందని, స్టార్‌డమ్ అనేది తాత్కాలికమని, ఆధ్యాత్మికత ద్వారా వచ్చే శాంతి మాత్రమే శాశ్వతమని రజనీకాంత్ వ్యాఖ్యానించారు. సినిమాల్లో గుర్తింపు మనిషితో పాటే అంతమైపోతుందని, కానీ ఆధ్యాత్మిక ప్రయాణం మరణానంతరం కూడా కొనసాగుతూనే ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## ఇది కదా కావాల్సింది!




ప్రస్తుతం ప్రభాస్‌కు సంబంధించిన రెండు మూడు ప్రాజెక్ట్స్ సెట్స్ పై ఉన్న సంగతి తెలిసిందే. ఫౌజీ, కల్కి2 షూటింగ్‌తో పాటు స్పిరిట్ కూడా షూటింగ్ స్టేజీలో ఉంది. ఈ సినిమాల షూటింగ్‌ను ఒకేసారి బ్యాలెన్స్ చేస్తు వస్తున్నాడు ప్రభాస్. అయితే, 'స్పిరిట్' విషయంలో మాత్రం డార్లింగ్ రూట్ మార్చాడు. ప్రస్తుతానికి మిగిలిన సినిమాలను పక్కనపెట్టి, కేవలం స్పిరిట్ కోసమే 60 రోజుల భారీ నాన్–స్టాప్ షెడ్యూల్ స్టార్ట్ చేశాడు. బాహుబలి తర్వాత చాలా ఏళ్లకు ప్రభాస్ ఒకే ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడం విశేషం. సందీప్ వంగా మార్క్ ఇంటెన్సిటీని మ్యాచ్ చేసేందుకు డార్లింగ్ గట్టిగానే ప్లాన్ చేసినట్టు కనిపిస్తోంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ సెట్‌లో ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ లాంగ్ షెడ్యూల్‌లో భాగంగా నాలుగు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు కథకు కీలకమైన ఇన్వెస్టిగేషన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ మునుపెన్నడూ లేని విధంగా ఒక 'రా' అండ్ ఇంటెన్స్ కలిగిన ఐపిఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ పవర్‌ఫుల్ పోలీస్ పాత్ర కోసం ప్రభాస్ తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్నారు. ఇప్పటికే ఫిజికల్ ట్రైనింగ్ తీసుకున్న ఆయన, పక్కా ప్లానింగ్‌తో షూటింగ్‌లో పాల్గొంటున్నారు. సందీప్ మేకింగ్ స్టైల్‌కి తగ్గట్టుగా ఈ సినిమా చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోంది. బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ పూర్తి చేసి, అనుకున్న సమయానికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా చిత్ర యూనిట్ శ్రమిస్తోంది. కాగా, ఈ క్రేజీ ప్రాజెక్ట్ మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper



GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >



సంపుటి : 01 | సంచిక : 123 | శనివారం | 16-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


# 'పెద్ది' ట్రైలర్ లాంచ్

## విడియోతో సోషల్ మీడియా షేక్..!



రామ్ చరణ్ గ్లోబల్ రేంజ్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' ట్రైలర్ లాంచ్ అనౌన్స్‌మెంట్ ప్రోమో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న మెగా అభిమానులకు మేకర్స్ అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు.

లేటెస్ట్ ప్రోమో ప్రకారం, 'పెద్ది' చిత్ర గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను మే 18న ముంబైలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించబోతున్నారు. "పెద్ది గాడు ఇక్కడ కొడితే బాల్ ముంబైలో పడింది" అంటూ వదిలిన ఈ ప్రోమో కట్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ నుంచి రాబోతున్న నెక్స్ట్ బిగ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో, హిందీ బెల్ట్‌లో కూడా సినిమాను భారీగా ప్రమోట్ చేసేందుకు మేకర్స్ పక్కా ప్లాన్‌తో ఉన్నారు. ముఖ్యంగా ఈ ప్రోమో చివరలో రామ్ చరణ్‌కు సంబంధించిన ఒక కుస్తీ ఫైట్ సీక్వెన్స్‌ను చిన్న గ్లింప్స్‌గా చూపించారు.

అందులో చరణ్ పవర్‌ఫుల్ లుక్, బుచ్చిబాబు మేకింగ్ స్టైల్ చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద పెద్ది గాడి వేట మామూలుగా ఉండదని అర్థమవుతోంది. క్రికెట్, కుస్తీ వంటి స్పోర్ట్స్ ఎలిమెంట్స్‌తో పాటు పీరియాడిక్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పీక్స్‌కు చేరుకున్నాయి. మే 18న రాబోతున్న ట్రైలర్ తో ఇంకెన్ని రికార్డులు క్రియేట్ అవుతాయో చూడాలి.


# 'మా ఇంటి బంగారం'

## కొత్త రిలీజ్ డేట్

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది.

'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




# కాస్టింగ్ కౌచ్‌పై

## బిగ్ బాస్ బ్యూటీ ఫైర్




తెలుగు చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడు కాస్టింగ్ కౌచ్ అంశం మళ్ళీ మళ్ళీ తెరపైకి వస్తూనే ఉంది. దీనిపై తాజాగా బిగ్ బాస్ సీజన్ 8 కంటెస్టెంట్, నటి 'కిర్రాక్ సీత' సినిమా ఇండస్ట్రీలో ఉండే చీకటి కోణాల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో పెను దుమారం రేపుతున్నాయి. ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తనకు ఎదురైన ఒక అత్యంత భయంకరమైన, చేదు అనుభవాన్ని నిర్మొహమాటంగా బయటపెట్టారు.

సినిమా అవకాశం ఇస్తామని, అందుకు ప్రతిఫలంగా తమ ఫామ్‌హౌస్‌కు రావాలని కొందరు తనను అడిగారని, అలా వస్తే రూ. 25 లక్షలు ఇస్తామని ఆఫర్ చేశారని సీత వెల్లడించారు. ఈ షాకింగ్ కామెంట్స్ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అవకాశాల కోసం ఎంతటి నీచానికైనా దిగజారే మనుషులు పరిశ్రమలో ఉన్నారని, అప్పట్లో ఆ ఆఫర్‌ను తాను నిర్మొహమాటంగా తిరస్కరించానని ఆమె చెప్పుకొచ్చారు.

టాలెంట్ నమ్ముకుని వచ్చే అమ్మాయిలను ఇలాంటి వారు ఎలా ఇబ్బంది పెడతారో సీత మాటల్లో స్పష్టమైంది. బిగ్ బాస్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న కిర్రాక్ సీత, ఇలాంటి చీకటి కోణాలను ధైర్యంగా బయటపెట్టడం పట్ల నెటిజన్లు ఆమెను అభినందిస్తున్నారు. సీత చేసిన ఈ వ్యాఖ్యలు పరిశ్రమలో మహిళల భద్రత, కాస్టింగ్ కౌచ్‌పై మళ్ళీ చర్చకు దారితీశాయి.

# ఫైనల్‌గా ఓటిటిలోకి 'అవతార్ 3'




దర్శక ధీరుడు జేమ్స్ కేమెరూన్ సృష్టించిన ఈ అద్భుతమైన చిత్రం అవతార్ 3 గత ఏడాది డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలై మంచి వసూళ్లను రాబట్టింది. గత రెండు భాగాలతో పోలిస్తే కొంత తక్కువగా అనిపించినా, బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటిటి సంస్థ డిస్నీ ప్లస్ వారు జూన్ 24 నుండి అందుబాటులోకి తెస్తున్నట్లు ఖరారు చేశారు. నిజానికి, ఈ సినిమా ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రెంటల్ (అద్దె) ప్రాతిపదికన అందుబాటులో ఉంది. అయితే జూన్ 24 నుండి సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులు ఎలాంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండానే ఈ సినిమాను వీక్షించవచ్చు.

ఇండియాలో ఈ చిత్రం అదే తేదీన జియో హాట్‌స్టార్ లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం. తెలుగు, హిందీ, తమిళం వంటి పాన్ ఇండియా భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. అయితే ఇండియన్ స్ట్రీమింగ్‌పై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. అద్భుతమైన విజువల్స్ మరియు పండోరా ప్రపంచాన్ని మరోసారి ఇంట్లోనే కూర్చుని ఆస్వాదించేందుకు సిద్ధమవ్వండి.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 123 | శనివారం | 16-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


# రాజ్ ఆచార్యకు

## "దశాబ్ది సేవా పురస్కారం" ప్రదానం

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ మనస్తత్వవేత్త మరియు సినీ దర్శకుడు రాజ్ ఆచార్య, హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారి చేతుల మీదుగా "దశాబ్ది సేవా పురస్కారాన్ని" అందుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయనకు ఈ గౌరవం దక్కింది.




ఈ సందర్భంగా రాజ్ ఆచార్య మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం మనస్తత్వవేత్తలు తమ వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రతి రంగంలోనూ మనస్తత్వ సేవల అవసరం ఎంతో ఉందని, అయితే ప్రభుత్వం ఇంకా మనస్తత్వవేత్తల సేవలను పూర్తిస్థాయిలో గుర్తించి వినియోగించుకోవాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలంగాణలో మనస్తత్వ నిపుణులకు మెరుగైన వృత్తిపరమైన అవకాశాలు మరియు ఉపాధి కల్పించే లక్ష్యంతో, ప్రత్యేకంగా ఒక "స్టేట్ కౌన్సిల్" ఏర్పాటు కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ముత్యారి రామచందర్ గారి ప్రయత్నాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.


సమాజంలో ఎదురవుతున్న ఆత్మహత్యలు, హత్యలు, గృహ హింస, యువత వ్యసనాలకు బానిస కావడం వంటి తీవ్రమైన సమస్యలను అరికట్టడంలో మనస్తత్వవేత్తల పాత్ర అత్యంత కీలకమని రాజ్ ఆచార్య పేర్కొన్నారు. సమాజంలో నిత్యం జరుగుతున్న కలచివేసే సంఘటనలను విశ్లేషించి, వాటికి సరైన పరిష్కారాలను మరియు మార్గదర్శకత్వాన్ని మనస్తత్వవేత్తలు అందించగలరని ఆయన తెలిపారు.

యువ మనస్తత్వవేత్తలు మరియు సైకాలజీ విద్యార్థులు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవాలని, సంస్థ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు. అసోసియేషన్‌లో చేరడానికి ఆసక్తి ఉన్నవారు 9059958271 నంబరులో రాజ్ ఆచార్యను సంప్రదించవచ్చు.



# 'మైసా' కోసం రష్మిక కష్టాలు

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు.




ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్ని గుర్తు చేసుకున్నారు.

అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. "ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం" అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

# స్కూల్ ఈవెంట్‌తో వివాదంలో రాజీవ్ కనకాల

టాలీవుడ్‌లో విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజీవ్ కనకాల తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. విలన్‌గా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న రాజీవ్ కనకాల.. ప్రస్తుతం కూడా వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ స్కూల్ కార్యక్రమానికి హాజరుకావడం ఆయనను అనుకోని వివాదంలోకి నెట్టింది. హైదరాబాద్‌లోని 'వైబ్రాంట్' అనే స్కూల్ నిర్వహించిన కార్యక్రమానికి రాజీవ్ కనకాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడటంతో పాటు, మంచి మార్కులు సాధించిన పిల్లలకు బహుమతులు అందజేశారు. అయితే ఈ కార్యక్రమంపై నవ తెలంగాణ స్టూడెంట్ శక్తి ఆర్గనైజేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది.



తెలంగాణ వార్తలు

ఆ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని ఆరోపించిన ఆ సంస్థ ప్రతినిధులు.. అలాంటి స్కూల్ కార్యక్రమానికి రాజీవ్ కనకాల హాజరుకావడం, పరోక్షంగా ప్రమోట్ చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో కూడా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. దీంతో వివాదంపై స్పందించిన రాజీవ్ కనకాల ఓ వీడియో విడుదల చేసి క్లారిటీ ఇచ్చారు. "హైదరాబాద్‌లోని వైబ్రాంట్ స్కూల్ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా వెళ్లాను. అక్కడ పేరెంట్స్‌తో ఇంటరాక్షన్ జరిగింది. మంచి మార్కులు సాధించిన పిల్లలకు నా చేతుల మీదుగా చిన్నపాటి బహుమతులు, సత్కారాలు నిర్వహించారు. ఒక సెలబ్రిటీగా, మీలో ఒకడిగా అక్కడికి వెళ్లడం నాకు సంతోషంగా అనిపించింది" అని తెలిపారు.

అలాగే ఆ స్కూల్‌పై ఉన్న ఆరోపణల గురించి తనకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని రాజీవ్ స్పష్టం చేశారు. "నవ తెలంగాణ స్టూడెంట్ శక్తి సంస్థ ప్రతినిధులు అక్కడ కొన్ని ప్రశ్నలు అడిగారు. నిజంగా ఆ స్కూల్ గురించి నాకు పూర్తి వివరాలు తెలియదు. తల్లిదండ్రులు స్వయంగా వెళ్లి అన్ని విషయాలు తెలుసుకుని, ఆ తర్వాతే తమ పిల్లలను జాయిన్ చేయాలి" అని సూచించారు. ఇక స్కూల్ ప్రమోషన్ల కోసం తన ఫోటోలు, వీడియోలు ఉపయోగించవద్దని నిర్వాహకులకు ఇప్పటికే చెప్పినట్లు కూడా రాజీవ్ కనకాల వెల్లడించారు. ప్రస్తుతం ఆయన విడుదల చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.